మహా సంకల్పం - జిల్లా విద్యా శాఖ, చిత్తూరు

సాంఘిక శాస్త్రము

TEST - CYCLE – 1, JANUARY 2016

(Telugu Medium)

Class : X **(Max. Marks - 25)** **Time: 1 Hr**

SOCIAL STUDIES PAPER – I

(Units 1,2,3 & 13, 14) (new syllabus)

PRINCIPLES OF VALUATION (TELUGU VERSION)

GENERAL INSTRUCTIONS:

1. Social Studies being a content subject, language mistakes need not be penalized
2. Any relevant point other than laid down in the principles may be valued and assessed.
3. If more than required questions are answered exceeding the limit in a section, all answers should be valued and the answers with maximum marks should be considered.
4. Awarding ¼ mark should be avoided.
5. Border cases should be dealt with great care.

Section - I

I. క్రింది ప్రశ్నలలో ప్రతి గ్రూపు నుండి రెండు ప్రశ్నల చొప్పున ఏవేని నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

II. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు **2x4=8 Marks**

Group – A

1. హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఏలా ఉండేవి?

జవాబు:

1. హిమాలయాలు తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుండి వీచే చల్లటి గాలులను అడ్డుకుంటాయి.
2. భారతదేశంలో వర్షపాతానికి హిమాలయాలే కారణం.
3. గంగా, సింధూ, బ్రహ్మపుత్ర జీవనదులకు హిమాలయాలు జన్మస్థానము.
4. గంగా, సింధూ, బ్రహ్మపుత్ర నదుల వలన సారవంతమైన మైదానం ఏర్పడింది.
5. హిమాలయాలు లేకుంటే భారతదేశంలో ఋతుపవన ప్రభావం ఉండదు.
6. సముద్రం నుండి వేసవిలో వచ్చే పవనాలను అడ్డుకొని వేసవి వర్షానికి కారణమవుతున్నాయి.
7. హిమాలయాలు లేకుంటే మన దేశం ఉష్ణ ఎడారిగా మారి ఉండేది.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

2. అబ్బాయిలతో పోలిస్తే, అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎందువలన?

జవాబు:

1. తరతరాలుగా భారతదేశం పురుషాధిక్య సమాజంగా కొనసాగుతున్నది.
2. భారతదేశంలోని కొన్ని ఆచార సాంప్రదాయాల వలన బాలుర కంటే బాలికలకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతున్నది. ఇదే లింగ వివక్ష.
3. సమాజంలో బాలికలకు రక్షణ పరంగా అభద్రతా పరిస్థితులు నెలకొన్నాయి.
4. తల్లిదండ్రులు ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయడం ద్వారా తమ బాధ్యతల నుండి వైదొలగినట్లు భావిస్తున్నారు.
5. గ్రామీణ కుటుంబాలలో బాలికలకే గృహ సంబంధమైన పనులు, చిన్నపిల్లలను పెంచే బాధ్యత మొదలగునవి అప్పగించుచున్నారు.
6. కానీ ఇది మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
7. అమ్మాయిల చదువుకు కూడా తల్లిదండ్రులు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

3. సేవారంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది? వివరించండి.

జవాబు:

1. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల కంటే సేవారంగం చాలా ముఖ్యమైనది.
2. సేవారంగం ఇటీవలి కాలంలో చాలా అభివృద్ధి చెందింది.
3. సేవారంగం ప్రత్యక్షంగా వస్తువులను ఉత్పత్తి చేయకపోయినా పరోక్షంగా వస్తువుల ఉత్పత్తికి సహకరిస్తుంది.
4. ఉదాహరణకు కొద్దిపాటి చదువు, కొద్దిపాటి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సామాన్య వ్యక్తులు సైతం ఇంటర్నెట్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందుతున్నారు.
5. వాణిజ్య అవసరాలకు సమాచార సాంకేతిక మరియు బ్యాంకింగ్ వంటి సేవలు కీలకం.
6. ఈ రంగంలో ఉపాధి 25% ఉన్నప్పటికీ స్థూల జాతీయోత్పత్తిలో 57% వాటా కలిగి ఉంది.
7. ప్రపంచం మొత్తానికి ఏ మూల నుంచైనా క్షణాల్లో సమాచారం చేరవేయగలుగుతున్నాము.
8. ప్రపంచీకరణ జరగాలంటే సేవా రంగం మద్ధతు తప్పనిసరి.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

Group – B

4. తీవ్ర ఆర్థిక మాంద్యంలో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?

జవాబు:

1. యుద్ధ నష్టపరిహార చెల్లింపుల కారణంగా జర్మనీ ఆర్థిక పరిస్థితి దిగజారి పోయింది.
2. మాంద్యం యొక్క ప్రభావం అన్ని దేశాల కంటే జర్మనీపై ఎక్కువగా పడింది.
3. పారిశ్రామిక ఉత్పత్తి కనిష్ట స్థాయికి చేరింది.
4. "ఏ పని చేయడానికైనా సిద్ధం" అన్న బోర్డులు మెడలో వేసుకుని పురుషులు వీధులలో పని కోసం తిరిగేవారు.
5. తీవ్ర నిరుద్యోగ పరిస్థితికి ఇది అద్దం పడుతుంది.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

5. పారిశ్రామీకీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారి తీసింది?

జవాబు:

1. పారిశ్రామీకీకరణ వల్ల వస్తువుల ఉత్పత్తి పెరిగింది.
2. వస్తు ఉత్పత్తికి ముడిసరుకులు, అమ్మకాలకు మార్కెట్లు అవసరం అయ్యాయి.
3. మార్కెట్లు, వనరులపై ఆధిపత్యం కోసం పోటీ విపరీతంగా పెరిగింది.
4. ఫలితంగా సైనిక సమీకరణాలు పెరిగాయి.
5. ఇది ఆధునిక యుద్ధాలకు దారి తీసింది.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

6. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) గురించి రాయండి.

జవాబు:

1. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయం జెనీవాలో కలదు.
2. దీనిని 1948 ఏప్రిల్ 7న ఏర్పాటుచేసారు.
3. భయంకరమైన అంటువ్యాధుల నివారణకు కృషి చేస్తుంది.
4. ఇటీవల విజృంభించిన స్వైన్ ఫ్లూ, ఎబోలా వ్యాధులను నివారించే టీకాల పరిశోధనలో క్రియాశీల పాత్రను పోషించింది.
5. ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ఎక్కడ ఏర్పడినా అక్కడ తన సేవలను అందిస్తుంది.
6. బాలల హక్కుల కోసం, ప్రపంచ మానవ హక్కుల కోసం నిరంతర కృషి చేస్తూనే ఉంది.

4 x ½ = 2 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 4 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

Section - II

I. **క్రింది ప్రశ్నలలో ఏవేని నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

II. **ప్రతి ప్రశ్నకు 1 మార్కులు** **1x4=4 Marks**

7. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి?

జవాబు:

భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు:

1. హిమాలయాలు.
2. గంగా-సింధు మైదానం.
3. ద్వీపకల్ప పీఠభూమి.
4. తీర మైదానాలు.
5. ఎడారి ప్రాంతం.
6. దీవులు.

8. తలసరి ఆదాయం అనగానేమి?

జవాబు:

తలసరి ఆదాయం: జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే వచ్చేదే తలసరి ఆదాయం.

9. వ్యవస్థీకృత రంగం అనగానేమి? ఉదాహరణలివ్వండి.

జవాబు:

ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలున్న రంగాన్ని వ్యవస్థీకృత రంగం అంటారు.

ఉదా: ప్రభుత్వ రంగం, IT కంపెనీలు.

10. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

జవాబు:

మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం 1914 జూన్ 28న ఆస్ట్రియాకు చెందిన ఫెర్డినాండ్ అతని భార్య సోఫియాలను ఒక బోస్నియన్ సెర్బ్ హత్యచేయటం.

11. ILO ను విస్తరించుము.

జవాబు:

International Labor Organisation

12. సామ్యవాదం (సోషలిజం) అనగానేమి?

జవాబు:

సోషలిజం: ప్రభుత్వం నియంత్రణలో ఉత్పత్తి, పంపిణీ, ధరల నియంత్రణ జరిగే విధానమే సోషలిజం.

Section - III

I. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానము రాయండి.

II. ఒక ప్రశ్నకు 4 మార్కులు 4X1=4 Marks

13. గంగా సింధు నదీ మైదానంలో జన సాంద్రత ఎక్కువ, కారణాలను తెలుపండి.

జవాబు:

1. గంగా-సింధు మైదానంలో పంటలు పండటానికి అనుకూలమైన సారవంతమైన ఒండలి నేలలు ఉన్నాయి.
2. గంగా-సింధు నదీ మైదాన ప్రాంతంలో సంవత్సరం పొడవునా ప్రవహించే జీవనదులు ఎక్కువగా ఉండటం వలన గోధుమ, వరి పంటలు బాగా పండుతాయి.
3. త్రాగునీటి సౌకర్యం, గృహ నిర్మాణానికి అనువైన స్థలాలు ఉండుట వలన జనసాంద్రత వృద్ధి చెందింది.
4. ఈ ప్రాంతంలో జీవనోపాధికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి.
5. మానవ ఆవాసానికి అనువైన అన్ని వనరులూ ఇక్కడ ఉన్నాయి.
6. కావున గంగా-సింధు నదీ మైదానంలో జనసాంద్రత ఎక్కువ.

8x ½ = 4 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 8 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

14. రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా రాయండి.

జవాబు:

రెండు ప్రపంచ యుద్ధాలకు ప్రధానమైన కారణాలు:-

I. దురహంకార పూరితమైన జాతీయవాదము:-

1. జాతీయవాదము అనేది ఒక దేశములోని ప్రజల యొక్క భావజాలము.
2. ఇది తమ జాతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తూ ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగిస్తుంది.
3. జాతీయవాదం ఫలితంగా జర్మనీ, ఇటలీలు తమ జాతి గర్వాన్ని పెంచుకున్నాయి.

ii. సామ్రాజ్యవాదం:-

1. ఐరోపాలో పారిశ్రామిక మూలధనము అభివృద్ధి చెందడంతో పెద్దయెత్తున వలస ప్రాంతాలలో పెట్టుబడి పెట్టుటకై చూసారు.
2. అందువలన వలసలను స్థాపించడంలో ఐరోపా దేశాల మధ్య పోటీ పెరిగింది.
3. దీనినే సామ్రాజ్యవాదం అంటారు. ఆయా సామ్రాజ్యవాద దేశాల మధ్య తలెత్తిన విబేధాలే ప్రపంచ యుద్ధాలకు దోహదం చేశాయి.

iii. రహస్య ఒప్పందాలు:-

1. బిస్మార్క్ ఆస్ట్రియా మరియు ఇటలీతో త్రైపాక్షిక కూటమిని ఏర్పాటు చేశాడు.
2. రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు త్రైపాక్షిక ఒడంబడిక కూటమి ఏర్పాటు చేసుకున్నాయి.
3. ఈ రెండు కూటముల మధ్య ఏర్పడిన రహస్య ఒప్పందాలు యుద్ధాలకు కారణమైనాయి.

iv. సైనిక సహకారము:-

1. ఐరోపా దేశాలు పెద్ద సంఖ్యలో శాశ్వత సైన్యాలను పెంచాయి.
2. ఆయుధాలు సమకూర్చుకోవడంలో ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి.
3. ఆరు ప్రధాన దేశాలు తమ సైనిక ఖర్చును 300% కి పెంచాయి.
4. ఇవి ప్రపంచ యుద్ధాలకు దోహదం చేసింది.

8x ½ = 4 M

నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు. ఏవైనా 8 పాయింట్లు. పాయింటుకు ½ మార్కు

Section – IV

15. ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి. **1 X3=3 Marks**

1. థార్ ఎడారి 2. 82 ½ ° తూర్పు రేఖాశం 3. చెన్నై



Part – B

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (ABCD) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (CAPITAL LETTERS) రాయండి. **½ x6=3 Marks**

1. భారత ద్వీపకల్పం ఏ భూభాగం లోనిది. (D)

   A. అంగారా B. లారేషియా C. యూరేషియా D. గోండ్వానా

2. థార్ ఎడారిలో ఉన్న ఒకే ఒక్క నది ఏది? (A)

   A. లూని నది B. గంగానది C. తపతి నది D. గోదావరి నది

3. ప్రపంచ మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారత దేశ స్థానం (A)

   A. 136 B. 146 C. 92 D. 157

4. "పాఠశాల విద్యా విప్లవం" ఏ రాష్ట్రంలో చూడవచ్చు. (C)

   A. ఆంధ్ర ప్రదేశ్ B. తెలంగాణ C. హిమాచల్ ప్రదేశ్ D. పంజాబ్

5. దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు, సేవల విలువను ఏమంటారు? (B)

   A. నికర దేశీయోత్పత్తి (NDP) B. స్థూల దేశీయోత్పత్తి (GDP)

   C. స్థూల జాతీయోత్పత్తి (GNP) D. నికర జాతీయోత్పత్తి (NNP)

6. 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్నదెవరు? (B)

   A. మహాత్మా గాంధీ B. "ఎరిక్ హాబ్స్ బామ్" C. సన్-యెట్-సెన్ D. స్టాలిన్

II. క్రింది ఖాళీలను సరియైన పదాలచే పూరించండి. **½ x6=3 Marks**

7. అంతిమ వస్తువులకు ఉదా_____.

   (ఇడ్లీ / దోశ / పెన్ను / పుస్తకము)

8. UNESCO అనగా _____.

   (United Nations Educational Scientific and Cultural Organisation)

   (ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ సంస్కృతిక సంస్థ)

9. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ _____.

   (ఐక్యరాజ్యసమితి)

10. ఆర్థిక మాంద్యం నివారణకు న్యూడీల్ విధానం ప్రవేశ పెట్టిన అమెరికా అధ్యక్షుడు _____.

    (FD రూజ్వెల్ట్)

11. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో రష్యా పాలకుడు _____.

    (జార్ నికొలస్ II)

12. హిమాచల్ పర్వతాలకు, శివాలిక్ శ్రేణులకు మధ్య ఉండే సమతల లోయలను _____ అంటారు.

    (డూన్)